## ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

# నువ్వొద్దు.. నీ పాలనొద్దు

- కరెంట్, ధరణిపై కాంగ్రెస్ అక్కసు
- వ్యవసాయన్ని భ్రష్టుపట్టించేలా వ్యాఖ్యలు
- రేవంత్ తీరును తప్పబడుతున్న రైతులు
- బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలంటూ స్పష్టం

## అన్నింటికి ఇబ్బందులైతయ్..



ధరణి వచ్చినంకనే మాభూమి మాకొచ్చింది. లేదంటే ఎవరి పాలైందో తెలిసేది కాదు. ఇక్కడి పరిస్థితులు బాలేక నా చిన్నతనంలోనే కర్ణాటకకు వలసపోయినం. మా తాత పేరు మీద కొంత పొలం ఉండె. కానీ మా తాత మాకు పాస్‌బుక్కులు చూపించలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చినాక సాగుకు బాగుందని తెలిసి మేము మళ్లీ ఇక్కడికి వచ్చినం. అప్పటికే మా తాత కాలం చేసిండు. పాస్‌బుక్కులు ఎక్కడ పెట్టిండో మాకు తెల్వదు. భూమి ఉన్నది తెల్సు కానీ ఎంత ఉందో తెల్వకుండె. చేను పక్కలోళ్లు మా భూమి కొంత ఆక్రమించిండ్రు. అడిగితే ఆధారాలు తీసుకురా అంటరు. మాతోన బుక్కు లేదు. ఆఫీసుల అడిగితే చెప్పరని అనుకొని కొన్నిరోజులు ఊకెనే ఉన్నం. కేసీఆర్ దేవుడిలెక్క ధరణి తీసుకొచ్చిండు. అప్పుడు అధికారులే మా వివరాలు తెల్సుకుని ఫోన్ చేసి పాస్‌బుక్కు ఇచ్చిండ్రు. అప్పుడు మాకు శానా సంతోషమైంది. వెంటనే పొలం సర్వే చేయించి ఆక్రమించిన సోటును తీసేసి మా భూమిని మేం దక్కించుకున్నం. ఇప్పుడు రైతుబంధు వస్తుంది, లోన్ తీసుకున్నం. రుణమాఫీలో మాకు లోన్ మాఫీ ఐంది. మళ్లీ లోన్‌కు అప్లికేషన్ పెట్టినం. మా భూమి మాకిచ్చిన దేవుడు కేసీఆర్. అటువంటి ధరణిని తీసేస్తే మళ్లీ మాలోంటోళ్లకు కష్టాలు తప్పవు. రైతుబంధుకు, లోన్‌కు ఇబ్బందులే. ఆఫీసుల చుట్టూ తిరగాలి. కాంగ్రెస్ గెలిస్తే ధరణిని తీసేస్తే ఇబ్బంది పడాల్సి వస్తది. అప్పుడన్నా కర్ణాటకకు వలస పోయినం, ఇప్పుడు అక్కడ కూడా కాంగ్రెస్సే ఉంది. ఇగ ఎటు పోవాల్నో.. ఒద్దబ్బా.. కారు గుర్తుకే ఓటేస్తాం. మా భూమిలో మేముంటాం. మా పంటల పండించుకుంటాం. ధరణి కొనసాగాలి.

**-సింహాద్రి, రైతు, ధరూర్ మండలం**

## భూమికి భద్రత పెరిగింది



ధరణి వచ్చినంకా భూమికి భద్రత పెరిగింది. సీఎం కేసీఆర్ ధరణి తీసుకురావడం చాలా మంచిగైంది. ఇంతవరకు భూములు రిజిస్ట్రేషన్ ఇబ్బందిగా ఉండే. భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే పైరవీకారులు, పట్వారీలను ఆశ్రయించాల్సి వస్తుండే. ఇప్పుడు ఆపరిస్థితిలేదు. తాసీల్దార్ కార్యాలయలంలో రిజిస్ట్రేషన్లు అవుతుండటంతో సులువుగా ఉంది. గతంలో భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే రోజంతా రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ఉండాల్సి వచ్చేది. ఇప్పుడు తాసీల్దార్ కార్యాలయంలో గంట సేపట్లో అయిపోతుంది. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే అమ్మిన వారి ఖాతా నుంచి కొన్నవారి ఖాతాలోకి భూమి మార్పిడి జరుగుతుంది. పాస్ పుస్తకం, టైటిల్ పుస్తకం రావాలంటే చాలా సమయం పట్టేది. ఇప్పుడు 15 రోజుల్లో పోస్టులో ఇంటికి వస్తుంది. కాంగ్రెసోళ్లు అధికారంలోనికి వస్తే ధరణి తీసేస్తమంటున్నారు. ధరణి తీసేస్తే మళ్లి భూమి తగాదాలు తప్పవు. పైరవీకారుల రోజులు మల్లా తీసుకొచ్చేందుకు కాంగ్రెసోళ్లు చూస్తున్నారు. ధరణి కొనసాగాలంటే కాంగ్రెస్‌ను బొందపెట్టాల్సిందే. మళ్లీ కేసీఆర్ సర్కారు రావల్సిందే..

**-ఆడమోని సోమేసులు, పొల్కెపహాడ్, గోపాల్‌పేట మండలం**

## సులువుగా భూ రిజిస్ట్రేషన్లు



వ్యవసాయ భూములు అమ్మినా, కొన్నా గత పాలనలో చాలా ఇబ్బందులు ఉండేవి. సీఎం కేసీ ఆర్ ధరణి పోర్టల్ తీసుకొచ్చాక పట్టణం, పల్లెలో భూమి కొన్నలన్నా, అమ్మాలన్నా సులువుగా రిజిస్ట్రేషన్‌గా జరుగుతున్నాయి. గతంలో మనకు వారసత్వంగా వచ్చిన భూములను మనపై చేసుకోవడానికి రెవెన్యూ కార్యాలయం, వీఆర్వో ల చుట్టూ కాళ్లఅరిగేలా తిరిగిన ఫలితం లేకుండా పోయేది. అధికారులు ఒకరు ఉంటే ఇంకొరు లేక కార్యాలయంలో పడిగాపులు కాసేవాళ్లు. తీర రిజిస్ట్రేషన్ పూర్తయిన పట్టా దారు పాస్ పుస్తకాల కోసం నెలల తరబడి ఎదురుచూసేది. ఇప్పుడు కేసీఆర్ పుణ్యామ అని ధరణతోను సులువుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న రోజునే ఈ– పాస్‌బుక్ చేతికి అందుతుంది. వారం, పది రోజుల్లో నేరుగా ఇంటికే పోస్ట్ ద్వారా పట్టాదారు పాసు పుస్తకం వస్తుంది. మనకు విలు ఉన్నప్పుడు రోజు స్లాట్ బుక్ చేసుకొని మరుసటి రోజే సులువుగా రిజిస్ట్రేషన్ చేసుకొనే వెసులు బాటు చేసింది. భూమి ఉన్న ప్రతిఒక్కరికి రైతు బంధు సాయం కూడా అందుతుంది. కేసీఆర్ రైతు పక్షపాతి కాబట్టే ముందు చూపుతో రైతులకు ఏ కష్టం రాకుండా ఆదుకుంటాడు. అందుకే కేసీఆర్‌కు రైతులందరూ రుణపడి ఉంటరు. మళ్లీ సారే రావాలి సీఎం కావాలి.

**-లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఆయిల్‌పాం డైరెక్టర్, కమాలొద్దీన్‌పూర్, ఖిల్లాఘణపురం మండలం**

## తిరుగుడు తిప్పలు తప్పవు..



ధరణి ఉంటే భూ కబ్జాలు చేయనిక్కె రాదని దాన్ని బంగాళాఖాతం లో కల్పుతమని రేవంత్‌రెడ్డి అంటుండు. ధరణిని రద్దు చేస్తే భూ కబ్జాలు మళ్లీ పెరుగుతయ్. దాని పుణ్యమా అని ఎవరి భూములు వాళ్ల పేర ఎక్కినయ్. భూ అమ్మకాలు, కొనుగోల్లు సులువైనయ్. తిరుగుడు తిప్పలు తప్పినయ్. రైతు వేలిముద్ర పెడితేనే భూములు మార్పిడి ఐతున్నయ్. ధరణితో మా భూములకు భద్రత, మాకు భరోసా కలిగింది. మళ్లీ కాస్తుకాలం, కౌలుదారు కాలం పెడితే మేం ఒప్పుకోం. జిమ్మిక్కు కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఎన్ని కథలు పడినా జనం నమ్మరు. కేసీఆర్ పాలన సుభిక్షంగా నడుస్తుంది. కాంగ్రెస్‌కు ఓటేసి కోరి కష్టాలు తెచ్చుకోం. రేవంత్ మూడుగంటల కరెంటు చెప్పినంక రైతులు కాంగ్రెస్‌ను నమ్ముతలేరు.

**- నారాయణ, రైతు, జమ్మిచేడు, గద్వాల మండలం**

## రైతుల మధ్య కొట్లాటలయ్యేవి..



కరణం పీడ కాటికిపోయినా తప్పదనే సామెత నాడు నిజమైంది. కొన్ని వందల ఏండ్లు రైతులు భూములు పోగొట్టుకొని కష్టాలు అనుభవించిండ్రు. కానీ సీఎం కేసీఆర్ పాలనలో ధరణి తీసుకొచ్చిన ంక పరిస్థితులు శానా మారినయ్. గతంలో పొలాల రికార్డులను రైతులకు తెల్వకుండానే పైరవీకారులు, రెవెన్యూ అధికారుల సాయంతో మార్చెటోళ్లు. పాసుబుక్కుల్లో ఒకలెక్క, పొలాల కొలతలు ఒక లెక్కన ఎక్కువ తక్కువలు ఉండడంతో రైతుల మధ్య కొట్లాటల య్యేవి. ఇళ్లు, పొలం అమ్మినా, కొన్నా ఎన్నో పంచాయితీలుండేవి. మేం పోయి సక్కగ చేసేటోళ్లం. ధరణి వచ్చినంక రైతుల పొలాలకు భద్రత కలిగింది. పొలం అమ్మకం, కొనుగోళ్లలో ఇబ్బందులు తప్పినయ్. రిజిస్ట్రేషన్లు సులభంగా, వేగంగా జరుగుతున్నయి. గంటలో పాసుబుక్కు పొందుతున్నం. రైతులకు పాసుబుక్కుల్లో ఉన్న భూమి ఆధారంగా రైతుబంధు జమైతుంది. సంతోషంగా సాగు చేసుకుంటున్నం. కాంగ్రెసోళ్లు ధరణి తీసి భూమాత పెడ్తమని సొల్లు కబుర్లు చెప్తున్నరు. వాటిని రైతులు నమ్మరు. పొలాల రికార్డులు సెల్‌ఫోన్లలోనే చూస్కుంటున్నం.

**- సుదర్శన్, రైతు, జిల్లెడదిన్నె, వడ్డేపల్లి మండలం**

## అమాయకుల భూమిని ఇట్టే లాగేసుకుంటరు..



ధరణి ఉంటెనే రైతు ధైర్యంగా ఉంటడు. లేకపోతే బిక్కుబిక్కుమంటు ఉండాల్సిందే. ఒకప్పుడు సాగు పరిస్థితులు స మింగలేనప్పుడు రైతులు కొన్ని రోజులు భూమిని వదిలి వలసపోయిండ్రు. అదే డబ్బున్న వాళ్లు భూమిని కబ్జా చేయనిక్కె కొంతమంది పెద్ద మనుషులను ఊర్లో ఏర్పాటు చేసుకున్నరు. వలసపోయిన, అక్షరం రాని రైతుతో మీ సేనుకి అదొచ్చింది.. ఇదొ చ్చిందని చెప్పి బాండు పేపర్ల మీద సంతకాలు పెట్టించుకుని అన్యాయంగ భూమిని లాక్కున్నరు. కాంగ్రెస్ రచ్చబండ కార్యక్రమం పెడితే అటువంటి దరఖాస్తులు ఎన్నో చూసినం. అప్పుడే ఈ ధరణి ఉంటే రైతుకు ఎంత లాభం ఉంటుండెనో. ఈ రోజు ధరణి ఉందం టే రైతుకు భూమిపై భరోసా, ధైర్యం వచ్చింది. భూమి పాస్‌బుక్ లేకున్నా మా భూమి మా ఇంట్లో ఉంది అని ధీమాగా ఉన్నం. రైతు బయోమెట్రిక్ లేకుండా అప్పిచ్చినోడికి సెంటు భూమికూడా దక్క దు. ధరణి లేకుంటే అమాయక రైతుల భూమిని ఇట్టే లాగేసు కుంటరు. రేవంత్‌రెడ్డి అంటే అన్ని అడ్డమైన శాస్త్రాలు చేసెటోడు. ఆ మంచికి ధరణి ఉంటే కథలు యాడ సాగుతయి. అందుకే ధరణిని తీసేస్త అంటడు. అదే జరిగితే రైతు బతుకు ఆగమే. అప్పడప్పుడు ఆఫీసుకెళ్లి భూమి వివరాలు తెలుసుకోవాల్సి వస్తది. అదే ధరణి ఉంటే మన భూమి మనకు ఉంటది. రైతుబంధు వస్తది, పంటను అమ్మడానికి అవకాశం ఉంటది. కాబట్టి నా ఉద్దేశం ప్రకారం ధరణి జోలికొచ్చే ఏ ప్రభుత్వాన్నైన పక్కనపెట్టడమే కరెక్ట్. అసలు రైతు గురించి సొట్టగ మాట్లాడే ఎవ్వన్నైనా నమ్మొద్దు, వాడు ఎంతటోడైనా సరే.. అర్థం చేస్కొని ఆ కాంగ్రెస్ కంఠం కోయడమే రైతుకు లాభం, కారుకు ఓటేయడమే రైతుకు సౌభాగ్యం, సంక్షేమం.

**- మహెబూబ్, రైతు, ధరూర్ మండలం**

## దొంగ రిజిస్ట్రేషన్లు బంద్ అయినయి..



ధరణి వచ్చినంకనే రైతుల భూరి కార్డుల్లో సమస్యలు తీరినయి. ఆన్‌లైన్‌లో భూముల లెక్కలు భద్రంగా ఉన్నాయి. ఎవరు పడితే వాలు ఇష్టమొచ్చినట్ల పేర్లు మార్చనింకె లేకుండా అయ్యింది. భూమి ఎవరి పేరుమీద ఉంటే వాళ్లే బొట్టె ఒత్తితేనే పేరు మారేటట్ల మంచిగ చేసిండ్రు. ఆఫీసుల పనికూడా ఈజీగా అయితుంది. ఉన్నోళ్లకు, లేనోళ్లకు ఒకేలెక్క పనులు అయ్యేటట్ల ధరణిని మంచిగ చేసిండు. మేయిన్‌గా ఎవరు పైసలిస్తే వాళ్ల పేర్లు మార్చేలా దొంగ రిజిస్ట్రేషన్లు బంద్ అయినయి. ఒక రోజుల మ్యుటేషన్, పేరు మార్పిడి జరిగి పట్టా పాసుబుక్కు కూడా ఇస్తున్నారు. ధరణితో ఇంత మంచి సౌలత్ పెట్టుకొని తీసేస్తేమంటున్నారు కాంగ్రెస్సోళ్లు. అదేగిట్ల జరిగితే మునుపటి లెక్క కష్టాలు తప్పవు. భూములు భద్రంలేకుండా అయితయి. మల్ల పాత రికార్డులెక్క కాగితాల్లో భూములు పెట్టి మనల్ని ఆటాడిస్తారు. ఎం పని కావాలన్నా ఆఫీసు చుట్టు తిరగాలె. పైసలిచ్చి పైరవీకారుల వెంట తిరగాల్సి వస్తది. ధరణి వచ్చినంకనే భూముల రేట్లు పెరిగినయ్. మన భూమి యాడ వుంది, ఎంత ఉందని మ్యాప్ ద్వారా చూసుకోవచ్చు. ఎవరన్నా అక్రమంగా భూమిని ఎక్కించుకుంటే కూడా తీసెయొచ్చు. పాత, కొత్త పాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో భూమి భద్రంగా ఉండబట్టి బ్యాంకుల్లో లోన్లు, రైతుబంధు, రైతుబీమా సరిగ్గా టైమ్‌కు వస్తున్నాయి. అమ్మాలన్నా.. కొనాలన్నా.. ఎం లిటికేషన్లు లేకుండా ధైర్యంగా కొంటున్నారు. కాంగ్రెస్సోళ్లు గిట్ల వస్తే ధరణిని తీసేసి.. పట్వారీ వ్యవస్థను తీసుకొస్తాం. కౌలుదారు కాలం తెస్తామని నోటికొచ్చినట్ల అంటున్నారు. అదేగాన జరిగితే రైతుల బతుకులు ఆగమైతాయి. ఇన్నాళ్లు రైతులకు మంచి చేసిన కేసీఆర్ సారే రైతులను మంచిగ చూసుకుంటడు. రైతులు ఆగం కాకుండా ఆలోచించి ఓటెయ్యాలి. కారు గుర్తుకు ఓటేస్తేనే మనకు కరెంట్ కష్టాలు రాకుండా సంతోషంగా ఉంటాము. సీఎం కేసీఆర్ సారు మూడోసారి ఖచ్చితంగా గెలుస్తాడు.

**- బాలకృష్ణయాదవ్, ఆరెపల్లి, ఆత్మకూరు**

## కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే మళ్లీ కష్టాలు



ఐదేండ్లకు ఒక సారి వచ్చే ఎన్నికల సమయంలో ప్రజలు, రైతులపై ఎక్కడ లేని ప్రేమను ఒలకపోసే కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను నమ్మితే కష్టాల పాలు కావాల్సిందే. గతంలో భూ సమస్యలతో పడిన బాధలు మరోసారి పడలేం. మా నాన్న నా చిన్నతనంలో వానలు సరిగ్గా పడకపోవడంతో పంటలు ఎండిపోయి నష్టం వచ్చింది. దీంతో మమ్ములను చదవు మాన్పించి బతుకుదేరువు కోసం పట్నం పోదామని చెప్పారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం సీఎంగా కేసీఆర్ సార్ బాధ్యతలు చేపట్టారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి బీడు భూములకు సాగు నీరు పుష్కలంగా అందుబాటులోకి తీసుకురావడంతో మాకున్న మూడు ఎకరాల భూమిలో బోరు వేసుకొని ఆరుతడి పంటలను రైతుబంధు పెట్టుబడి సాయంతో దర్జాగా వ్యవసాయం చేసుకుంటున్నాం. ధరణి పోర్టల్ అందుబాటులోకి వచ్చాకే నయాపైసా ఖర్చు లేకుండా పాసుపుస్తకాలు చేతికి వచ్చాయి. మళ్ళీ ఇప్పుడు ఎన్నికల్లో తమకు అధికారం ఇస్తే ధరణి పోర్టల్‌ను తీసివేస్తామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. వాళ్ల మాటలను నమ్మి కష్టాలను మళ్లీ తెచ్చుకునేందుకు ఏవరూ సిద్ధంగా లేరు.

**-మేకల సుధాకర్, రైతు, క్రిష్ణంపల్లి, అమరచింత మండలం**

## రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిదే..



ధరణి ఎత్తివేస్తే రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుంది. గతంలో పట్వారీ వ్యవస్థ ఉన్నప్పుడు సొంత పనులు వదులకొని కార్యాలయాల వద్ద అధికారుల కోసం పడిగాపులు కాసే వారు. అలాంటి సమస్య లేకుండా కేసీఆర్ దళారి వ్యవస్థను తీసివేసి ధరణి పోర్టల్ తీసుకొ చ్చారు. ధరణి ద్వారా తమ భూములకు రక్షణ ఉంటుంది. భూములు కొనుగోలు చేసుకున్న వారు అరగంట వ్యవధిలోనే రిజిస్ట్రేషన్ చేయించుకుంటాం. రిజిస్ట్రేషన్, ముట్యేషన్ ఒకే రోజు జరిగి వెంటనే ఈ– పాస్‌బుక్ మన చేతికి ఇస్తున్నారు. ధరణి ఎత్తివేస్తే రైతుబంధు సాయం అందక సాగు విస్తీర్ణం పడిపోతుంది. దింతో ఆర్థిక సమస్యలు మొదలై తిరిగి పల్లెల్లో వలసలు మొదలవుతాయి. పట్వారీ వ్యవస్థ తీసుకొస్తే లంచగొండి తనం పెరుగుతుంది. వ్యవసాయ పనులు చేసుకోకుండా కార్యాలయాల వద్దే అధికారుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుంది. అలాంటి వ్యవస్థ మనకు వద్దు.

**- రాజుయాదవ్ కొత్తకోట**